"నేను మనవు సేసుకోబోతున్న మగాడు యీ దేనండి"

"ఏంటీ?!"

"ఆడికి డబ్బులేదు. జబ్బులేదు. సదువులేదు సెరిత్రంటారా తవరు అది అసలులేదు"

"ఓసిముండా? ఎన్ని కొమ్ములొచ్చాయే నీకు? పిల్చి పెళ్ళిచేసుకుంటానంటే తీపరమయిందా నీకు? నీల్గుతున్నావ్? అన్నీవున్న మావాడికన్నా ఏమీలేని ఆ తుమ్మమొద్దు నచ్చాడా నీకు? అవున్లే? పంది మురికి గుంటలో పొర్లాడుతుంది కాని పన్నీటి స్నానాలకు యిష్ట పడుతుందా? పుల్లిస్తరాకులు నాకే వూరి కుక్కలకు పంచభక్ష్య పరమాన్నాలతో పనేమిటి?'' కోపంతో అని యిక మాటలు రాక ఆగిపోయింది శకుంతల.

ఓ క్షణం నిశ్శబ్దం!

"మీ రిట్టా మాట్టాడ్తారని నాకు తెల్సునం డమ్మగోరూ. అది మీ తప్పుకాదు. మీ డబ్బు తప్పు. మీ సెరిత్ర తప్పు. మీకు సెరిత్ర డబ్బుతో వచ్చింది. అంసేత తళుకుజాస్తి. మా సెరిత్ర కష్టంతో కట్టుకొంటున్నది. అంసేత ఎప్పుడూ కన్నీళ్ళతో నానుతుంటుంది.

"అమ్మగోరూ. వో యిసయం సెప్పిపోదామని వచ్చా. డబ్బు-డబ్బు యిచ్చే గొప్పతనం శాశ్వతం కావు. అట్టా వొచ్చిన సెరిత్రను నిలబెట్టుకోటానికి ఎప్పుడూ డబ్బు కరసుసేస్తూనే వుండాలి. కానీ ఆడి కండల్లో వున్న ఆస్తి శాశ్వతం. కష్ట పడగలిగినోడే నిజమైన గొప్పోడు. ఆడి సెరిత్రే గొప్పది."

"ఛీ! నాకు ధర్మపన్నాలు చెప్పేటంత జాణ వయ్యావా? అయినా పేదదానివని జాలిపడి, నిన్నుద్ధరించాలని గొప్పకుపోయి నిన్ను ప్రేమించిన మా వాడిననాలి. యింకా నయంకదూ? ఆ పెళ్ళికూడా చేసుకొని మా పరువుప్రతిష్టను గంగలో కలిపేడుకాదు. మా వంశ చరిత్రను కలుషితం చేసేడుకాదు."

"పేమా! అవునండమ్మగోరూ. ఆ సంగతి మర్చేపోయా. ఏటి మీరు పేమించేది? మీ డబ్బును, గొప్పని, సెరిత్రను! నా సేకిరీని, నల్లిలా పడివుండే నా గుణాన్ని పేమించటం డబ్బున్న వోళ్ళకేం తెల్సమ్మా? పేర్లెన్ని పెట్టుకొన్నా ఆళ్ళు ఎప్పుడూ పేమించేది—ఆళ్ళ నాళ్ళే! పేదోళ్ళని పేమించటం కల్లోనిమాట! పేమను సూడాలంటే ఆడి గుండెల్లోకి తొంగి సూడాలి. వో నిముసం ఆడి గుండెలమీద వాలితే పేమసేసే శబ్దాలు యినొచ్చు. అందుకే

మినీకథ

# పిట్టపోరు ...పిట్టపోరు

నా ఎరియర్ బిల్లుని (బకాయిపడ్డ జీతం బిల్లుని) ప్రత్యేకంగా దగ్గరుండి పాస్ చేయించుకోవాలనే సదుద్దేశ్యంతో ఆడిట్ ఆఫీసర్‌కి ఫుల్ నమస్కారం కొట్టి వినయాన్ని వదనానికి అతికించి సర్కస్‌లో సీసాపై నించున్న ఏనుగులా నించున్నాను. ఆయన నాతో మాట్లాడకుండా నా బిల్లుని కుడివైపు నుంచి ఎడమకి, ఎడమనుంచి కుడికి, చూసి చూసి, ఏమీ పాలుబోక, ఫాన్ తిరుగుతున్నా వుక్కబోసి, ఆ బిల్లుని బోర్లేసి తిరగేసి మరగేసి, చికాకేసి, తల గోక్కుని రెండు పేలు కుక్కుకుని 'అరేయ్ అకౌంట్స్ ఆఫీసర్ చిక్కావురా-' అని అర్జంట్‌గా ఆనందపడి గబగబా ఏదో బిల్లుమీద బరికేసి ట్రేలో పడేశాడు. ఆయనతో మాట్లాడే ధైర్యంలేక ఆయన బిల్లుపై గీకిన పదాల్ని నెమరువేసుకుంటూ మా సెక్షన్‌కి వెళ్ళాను.

'ఈ బిల్లులో రెండూ ప్లస్ రెండు నాలుగు అని వేశారు. కాని ఈ బిల్లుదారునకి సప్లమెంటరీ అలవెన్సు (అనుబంధ భృత్యం) నెలకి రెండు రూపాయలు చొప్పున రెండు నెలలకి రావాలి. అంటే రెండూ యింటూ రెండు అని వేయాలి. కాబట్టి ఎకౌంట్స్ ఆఫీసర్ ఈ బిల్లులో కూడిక బదులు గుణకారం

చూపించవలెను. తప్పు సరిచేసి బిల్లుని పంప గలరు

ఆ బిల్లుని చూడగానే అకౌంట్స్ ఆఫీసర్ ఆకాశమంత ఎత్తు ఎగరబోయి గదిలో సీలింగ్ ఫాన్ వుందని తల తెగుతుందని, భయపడి నా మీద విరుచుకుపడ్డాడు. "ఆ ఆడిట్ ఆఫీసర్ నాకు లెక్కలు చెప్తాడా? నేను జవాబు రాస్తాతే వెళ్ళు—" అని రెండు నెలలు ఆయన నా బిల్లుని టేబిల్ మీద పడుకోబెట్టి చివరికిలా రాశాడు.

"రెండు అంకెల్ని కూడినా, హెచ్చవేసినా ఫలితం వొకటే కాబట్టి ఈ బిల్లు పాస్ చేయ గలరు...."

బిల్లుని చూడగానే 'లో బి.పి.' అడ్డురాగా ఆడిట్ ఆఫీసర్ వో నెలరోజులు తరువాత ఈ విధంగా రాశాడు.

"రెండు అంకెల్ని కూడినా; గుణించినా వొకే ఫలితం రాదు. ఉదాహరణకి మూడూ యింటూ మూడు తొమ్మిది. మూడూ ప్లస్ మూడు ఆరు. కాబట్టి బిల్లు సరిచేసి పంప గలవు."

౨రిగి వచ్చిన బిల్లుని చూడగానే ముందు కోపం తెచ్చుకొని ఆ తరువాత నవ్వుకుని అకౌంట్స్ ఆఫీసర్ యిలా రాశాడు. "ఏ అంకెనైనా రెండుచే గుణించినా, ఆ అంకెని రెండుసార్లు వేసుకుని కూడినా ఫలితం వొకటే కాబట్టి ఈ బిల్లుని పాస్ చేయగలరు."

నాకే దగ్గులు నేర్పుతావా? ఈ ఆడిట్ ఆఫీసర్ ముందా నీ కుప్పిగెంతులు అని అను కుని బిల్లుమీద ఈ విధంగా బరికేశాడు ఆడిట్ ఆఫీసర్. "సున్నాని రెండు పెట్టి హెచ్చేస్తే సున్నా. కాని సున్నాకి రెండు కూడితే రెండూ. కాబట్టి బిల్లులో తప్పు సరిచేసి పంపగలరు."

"సున్నా అంకె కాదు. దానికి విలువలేదు. బిల్లుని పాస్ చేయగలరు."

"సున్నా అంకె కాని పక్షంలో దానికి విలువ లేని పక్షంలో వొకటి ప్రక్కన సున్నా వేస్తే పది ఎందుకవుతుంది? కాబట్టి బిల్లులో తప్పు సరిదిద్ది పంపగలరు."

"సున్నాకి వొంటరిగా విలువలేదు. అంకె లతో కలిస్తే విలువ వస్తుంది. ఎలాగంటే అకౌంట్స్ డిపార్టుమెంట్ లేకపోతే ఆడిట్ డిపార్టుమెంట్ వుండదు. దాని తాలూకు ఆఫీ సర్లు వుండరు. కాబట్టి బిల్ పాస్ చేయగలరు."

"హద్దుమీది రాసిన అకౌంట్స్ ఆఫీసర్ గారి రిమార్క్స్ జనరల్ మేనేజరుగారికి పంపు తున్నాను. దయచేసి పరిశీలించగలరు." అని ఆడిట్ ఆఫీసర్ నా బిల్లుని మేనేజరుగారికి పంపాడు.

మేనేజరు ఆ బిల్లుని, అకౌంట్స్ ఆడిట్ ఆఫీసర్ల విసుర్లని చదివి బిగ్గరగా నవ్వాడు. ఎక్కిళ్ళు వచ్చేవరకు నవ్వి చివరకిలా రాశాడు "సప్లమెంటరీ అలవెన్సు (అనుబంధ అల వెన్సు—) తాత్కాలికంగా రద్దుచేయబడి చాల కాలమయింది. దాని తాలూకు బాకీలు కూడా చెల్లించడానికి వీలులేదు. అకౌంట్స్ ఆఫీసర్ ఆడిట్ ఆఫీసర్ గమనించగలరు. వో సారి యిద్దరూ రూల్స్ చదువుకోగలరు." □

—'హరా'

---

ఆడిని ప్రేమించి పెళ్ళి నేసుకొంటున్నానమ్మా. లచ్చలిచ్చినా ఆడిని వదులుకోను. వస్తానండమ్మ గోరూ."

చెట్టాపట్టా లేసుకొని జంటగా వెళ్తున్న వాళ్ళిద్దర్నీచూస్తుంటే శకుంతల కన్ను కుట్టింది. గుండెల్లో మంట మరోసారి ఎగదన్నింది.

"చెప్పు తినే కుక్కలు! ఛీ" అంది.

అతడు చర్రున వెనక్కి తిరిగేడు. వురిమి నట్టు అన్నాడు.

"మరోమాటగూడా వుందమ్మోవ్? కుక్క కాటుకి చెప్పుదెబ్బ! అది గురుతుంచుకోండి."

సరస్వతి నవ్వింది. అతడి చేయి పట్టుకొని తీసుకెళ్ళింది.

శకుంతల వంశచరిత్ర మౌనంగాఏడ్చింది! □